**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 17 జూలై, 2021.**

**రాష్ట్రంలో జలవనరులపై అజమాయిషీ రాష్ట్ర ప్రభుత్వానికే ఉండాలి.**

కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల పరిధిని ఖరారు చేస్తూ గెజిట్ పేరుతో రాష్ట్రంలోని ప్రాజెక్టులను తమ పరిధిలోకి తీసుకోవడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. జలవనరులపై రాష్ట్రాల హక్కులను కాపాడుకునేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాము.

సీలేరును గోదావరి బోర్డులో చేర్చడం, పూర్తయిన వెలుగొండ ప్రాజెక్టును గెజిట్‌లో పేర్కొనకపోవడం రాష్ట్రానికి తీరని అన్యాయం చేయడమే. పెద్ద ప్రాజెక్టుల నుండి క్రింది స్థాయి కాలువల వరకు బోర్డుల పరిధిలోకి తేవడం వల్ల నీటి వనరులపై రాష్ట్రం తన హక్కులను పూర్తిగా వదులుకోవడమే. పైగా క్రింది స్థాయి వరకు నీటి పంపిణీ పర్యవేక్షణ బోర్డులకు ఆచరణ సాధ్యం కాదు. దీని వల్ల ప్రాధాన్యతలు లేకుండా నీరు వృధా అవడమే కాకుండా వ్యవసాయానికి, రైతులకు నష్టం కలుగుతుంది. కేంద్రం ఏకపక్షంగా ప్రకటించిన గెజిట్‌ను ఉపసంహరించుకుని జలవనరులపై రెండు రాష్ట్రాల హక్కులను గౌరవిస్తూ, వివాదాస్పద ప్రాజెక్టుల నీరు, విద్యుత్ పంపిణీపై అజమాయిషీకి మాత్రమే బోర్డులు పరిమితం కావాలని కోరుతున్నాము. జలవనరులపై రాష్ట్ర హక్కుల కోసం, పెండింగు ప్రాజెక్టుల అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి